# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 31 మార్చి 2025


## శిల్పారామంలో పంచాంగ శ్రవణం, ఆటపాట..

కడప కార్పొరేషన్ మార్చి 30 ప్రభాత వార్త:

ఉగాది పర్వదిన సందర్భంగా కడప శిల్పారామంలో సాయం సంధ్యా వేళలో సాంప్రదాయ సాంస్కృతి కళావేదిక మీద ప్రముఖ చక్రవర్తులు నాగాంజనేయ శర్మ పంచాంగ శ్రవణం చేశారు. ఈ సంవత్సరము ప్రజల సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారన్నారు. ఈ విశ్వవసు నామ సంవత్సరములో శుభంలు తక్కువ, పాపాలు ఎక్కువ ఉంటాయి చెప్పారు. శిల్పారామం వచ్చిన వారికి ఉగాది పచ్చడి ఇవ్వడం జరిగింది. అనంతరం కడప నగరం చెందిన సాయి రాం ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారిచే శాస్త్రీయ నృత్యాలు, పల్లె జానపదాలు మరియు సినీ నృత్యాలులతో జారిందమ్మ జారిందమ్మ, గోదావరి గట్టుమీద రామచిలకవే, డీజే టిల్లు పాటలతో తమ నృత్యాలతో ప్రేక్షకులను ఆకర్షించినాయి. ఈ కార్యక్రమంలో శిల్పారాం పరిపాలన అధికారి ఎస్. కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించబడినాయి.




ముస్లిం సోదరి, సోదరులందరికి పవిత్ర రంజాన్ పండగ శుభాకాంక్షలు..పవిత్ర ఖురాన్ బోధించిన జకాత్, ఫిత్రా వంటి విలువైన సేవా నియమాలను పాటిస్తూ, ధానధర్మాలు చేస్తూ.. పేదల ఆకలి తీర్చే పండగ రంజాన్. పవిత్ర రంజాన్ సందర్భంగా నెల రోజులపాటు నిష్ఠతో ఉపవాసాలు చేసిన మీ అందరి పై ఆ అల్లా ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ.. మీ అందరికి మరొక్కసారి రంజాన్ శుభాకాంక్షలు




# ఒంటిమిట్ట ఎత్తిపోతల పథకానికి శాశ్వత పరిష్కారం

### సీఎంతో చర్చించి నిధులు విడుదలకు మంత్రి హామీ

రాజంపేట అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త

ఒంటిమిట్ట చెరువు సమస్యకు శాశ్వీత ప్రాతిపదికన నీరు అందించేందుకు, శ్రీరామ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు. సీఎంతో చర్చించి నిధులు విడుదల నిధులు విడుదల అయ్యేలా చూస్తానని ఒంటిమిట్ట తెలుగుదేశం నాయకులకు హామీ ఇచ్చారు. తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఆదివారంఆళ్లగడ్డ ఎర్రగుడిదిన్న గ్రామంలో ఒంటిమిట్ట నేతలు కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండలంలో నెలకొన్న తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల గురించి మంత్రికి వివరించడం జరిగింది. 2015లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీద 34 కోట్ల రూపాయలతో శ్రీరామ ఎత్తిపోతల నీటి పథకాన్ని ప్రారంభించి 1.ఎం.సి కెపాసిటీ గల ఒంటిమిట్ట చెరువుకు నాలుగు సంవత్సరాల పాటు నీటిని నింపడం జరిగిందన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం మెయింటెనెన్స్ నిధులు కూడా మంజూరు చేయక లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మూలన పడిపోయిందన్నారు. ప్రస్తుతం టిడిపి ప్రభుత్వ హయాంలో నీటి పథకాన్ని ప్రారంభించినా పదేపదే నీటిని పంపించేసే పైపులైన్ పగిలిపోవడం జరుగుతోందని వివరించారు. ఈ సమస్య కారణంగా చెరువుకు నీరు నింప లేని దుస్థితి ఏర్పడిందన్నారు. 11 కోట్ల రూపాయలు వ్యయం చేసి ఇనుప గొట్టాలతో పంపింగ్ స్కీం ప్రారంభం నుండి మూడు కిలో మీటర్ల పాటు కోటపాడు కణం వరకు పైప్ లైన్ వేస్తే శాశ్వతంగా ఒంటిమిట్ట మండలంలో కరువుకాటకా లు దూరమవుతాయని రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య,పార్టీ నాయకులు మంత్రికి వివరించడం జరిగింది. ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా కళ్యాణోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు రానున్న సందర్భంగా ఈ సమస్యను సీఎం దృష్టికి వెళ్లి పరిష్కరించాలని నాయకులు కోరారు. తప్పక 11 కోట్ల రూపాయల మొత్తాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తానని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపినట్లు చెప్పారు. అనంతరం ఉగాదిని పురస్కరించుకొని మంత్రికి నాయకులు వేసి గజమాల తో సత్కరించి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య, పామూరు సుబ్రహ్మణ్యం, గంగ పేరూరు సంఘం చైర్మన్ కట్టా వెంకటరమణ, చేనేత కార్మికుల మండల సీనియర్ నాయకుడు బివి రమణ, చిన్న కొత్తపల్లి కట్టాసుబ్బరాయుడు, ఒంటిమిట్ట చెరువు సంఘం డైరెక్ట్ రేవిళ్ల బాలమున్నయ్య, గంగ పేరూరు దేశం నాయకుడు కృష్ణారెడ్డి, ఒంటిమిట్ట సీనియర్ నాయకుడు మామిళ్ల రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



మంత్రి రామ ప్రసాద్ రెడ్డిని కలిసి సన్మానిస్తున్న తెలుగుదేశం నేతలు

## ప్రజల దాహార్తి తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### మోటర్ స్విచ్ ఆన్ చేసిన బీటెక్ రవి

వేంపల్లి: మార్చి 30 ప్రభాతవార్త:

వెంపల్లెలో కూటమి ప్రభుత్వంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కొత్తగా వేసిన త్రాగునీటి బోర్లను వెంపల్లె కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి). అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో సీఎం గా జగన్ అధికారంలో ఉన్నా కూడా సొంత నియోజకవర్గం అయినటువంటి వెంపల్లెలో త్రాగునీటి సమస్యను తీర్చలేకపోయాడు. తన పరిపాలన ఎంత ఘోరంగా ఉండేదో పులివెందుల నియోజకవర్గ ప్రజలే చెబుతున్నారు.మేము వచ్చిన తర్వాత నే వెంపల్లెలో కొత్తగా బోర్లు వేసి త్రాగునీటి ఎద్దడి లేకుండా చేశాం. ఎక్కడ అయితే త్రాగునీటి ఎద్దడి ఉందో అక్కడ కొత్త గా త్రాగునీటి బోర్లు వేయడం జరిగింది. వేసవిని దృష్టిలో ఉంచుకుని పులివెందుల నియోజకవర్గంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగింది.ఇంటింటికీ జలజీవన్ ద్వారా త్రాగునీటిని అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అందుకు అనుగుణంగానే పులివెందులలో త్రాగునీటి సమస్యలు లేకుండా కొత్తగా బోర్లు వేపించి ప్రజల దాహార్తిని తీర్చుతున్నాం.రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మాటలకు విలువ లేదు, ఎమ్మెల్యే గానే లేనప్పుడు ఏమని రాజీనామా చేస్తాడు. ఆయన మాటలకు, ఆయన చేసే పనులకు సంబంధమే వుండదు. వివేక కేసులో అవినాష్ పెరు ఎఫ్ఐఆర్ లో ఉంటే నాతో పాటు మా ఎమ్మెల్యేలు అందరు రాజీనామా చేస్తాం అని అన్నాడు. అప్పుడు మాట మీద నిలబడలేదు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలే వాళ్ళను ఇంట్లో కూర్చోబెట్టారు, ఇప్పుడు మాట్లాడుతున్న ఆయన మాటలకు విలువ లేదు. ఇప్పుడు ఆయన రాజీనామా చేస్తే ఆయన ఇంచార్జ్ పదవికి రాజీనామా చేయాలి అంతకు మించి వేరే మార్గం లేదు.వివేక హత్య కేసులో నిందితుడిగా ఉన్న సునీల్ యాదవ్ హత్య సినిమాలో సునీల్ యాదవ్ చెప్పిన పేర్లు లేవు. వివేక హత్య కేసులో నిందితులు తప్పించుకోలేరు.ఈ కేసులో పోరాడుతున్న సునీత కు న్యాయం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వెంపల్లె మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



స్విచ్ ఆన్ చేస్తున్న మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి.

## వైసీపీ సర్పంచితో జనసేన నాయకులు మంతనాలు



4 లో

## శ్రీ బ్రహ్మంగారిమఠంలో పంచాంగ శ్రవణం

బ్రహ్మంగారి మఠం మార్చి 30 ప్రభాతవార్త:

భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞాని రచించిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిమఠం లో శ్రీ విశ్వావసునామసంవత్సరం తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మఠం పిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్యాచారి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పూర్వపు మఠాధిపతి కుమారులు వెంకటాద్రి స్వామి, వీరంభట్లయ్యా స్వామి, దత్తాత్రేయస్వామి,గోవింద స్వామి, పాల్గొన్నారు. వెంకటాద్రి స్వామి మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ఉగాదిపండుగ అని వాటి విశిష్ఠత తెలియజేశారు. ఆస్థానపండితుడు జనార్ధనచారి పంచాంగ శ్రవణం ఈసంవత్సరం అందరికీ బాగుండాలని బ్రహ్మం గారి ఆశీస్సులు భక్తులు,పుర ప్రజలు పైన వుండాలని ఆయన చదివి వినిపించారు.అనంతరం వెంకటాద్రి స్వామి,మేనేజర్ ఈశ్వరయ్యాచారి చేతుల మీదుగా నూతన పంచాంగాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూజారి కేశవ, వల్నే నాగిరెడ్డి, వీరబ్రహ్మేంద్ర స్వామి భక్తులు పురప్రజలు పాల్గొన్నారు.



## ఒంటిమిట్ట శ్రీరామబ్రహ్మోత్సవాలకు వేళాయ..

### సీతారాముల కల్యాణానికి సీఎంకు ఆహ్వానం.. రేపే రామాలయంలో కోయిల్ అల్వార్ తిరుమంజనం... ఈనెల 3న రామాలయంలో హరిద్రా ఘటనం



సీఎంను ఆహ్వానిస్తున్న టిటిడి చైర్మన్, ఈవో



ముస్తాబవుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయం



ఒంటిమిట్టలో ఉగాది పంచాంగ శ్రవణం

రాజంపేట అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త

ఆంధ్ర అయోధ్య ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో జరిగే శ్రీరామ బ్రహ్మోత్సవాలకు రంగం సిద్ధమైంది. బ్రహ్మోత్సవాల ప్రారంభానికి ముందు ఆలయాన్ని శుద్ధి చేసే కార్యక్రమాన్ని టిటిడి శాస్త్రోక్తంగా కోయిల్ అల్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రావాలని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడును తిరుమల తిరుపతి దేవస్థానం ఆహ్వానించింది. ఆదివారం ఉగాది పర్వదినాన ముఖ్యమంత్రిని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడు, ఇవో శ్యామలరావు కలిసి ఆహ్వాన పత్రికను, శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. ఒంటిమిట్ట శ్రీ సీతా రాముల కల్యాణ మహోత్సవాలు ఏప్రిల్ 3న "హరిద్రా ఘటనం"తో అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా గురువారం ఉదయం గర్భాలయం లోపల పసుపు కొమ్ములకు, రోళ్ళు, రోకళ్లకు స్వామి పాదాల చెంత ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పసుపు కొమ్ములను పోసి సాంప్రదాయ బద్ధంగా రోలులో దంచనున్నారు. తద్వారా శ్రీ సీతా రామ కల్యాణ మహోత్సవ ఏర్పాట్లు ప్రారంభమవుతాయి. పసుపు దంచే కార్యక్రమంలో వచ్చిన పసుపును ఉత్సవరులకు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో తలంబ్రాల తయారీకి ఉపయోగిస్తారు. ఈ నెల4న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తారు. ఈనెల 11న జరిగే సీతారాముల కల్యాణంకు సంబంధించిన ఏర్పాట్లపై సీఎంకు వారు వివరించారు. కాగా ఆదివారం నూతన తెలుగు సంవత్సరాది ఉగాది విశ్వావసు నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని ఒంటిమిట్ట రామాలయంలో ఉగాది ఆస్థానాన్ని నిర్వహించారు. ఉగాది పంచాంగాన్ని పురోహితుడు ఏలేశ్వరం గురుస్వామి, ఆలయ అర్చకులు శ్రావణ్ కుమార్ భక్తులకు వినిపించారు. ఉగాది సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నేడు ఈద్ ఉల్ ఫిత్ పర్వదినం

### సమత, మమతల కలయిక రంజాన్... జిల్లా వ్యాప్తంగా మసీదుల ముస్తాబు

### ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు... రంజాన్ స్ఫూర్తిని చాటేందుకు సన్నద్ధత

సమత, మమతల కలయిక, ధానధర్మాలకు ప్రతీకగా నిలిచే పర్వదినం రంజాన్. ఈ పర్వదినాన్ని ఖ ఈడి అంటే మందుగ, పిత్ అంటే దాన ధర్మాలు చేయడం, ఇదే ఈద్ఉల్ఫిత్ ఈ స్ఫూర్తిని కొనసాగింది.. పేదలకు నట్టని సంఘాలు, ముస్తుంది. వ్యక్తిగతంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. ముస్లిం ఈ మాసంలోనే దివి నుంచి భువిపైకి అవతరించిందని విశ్వాసం. అందుకే రంజామ్మానం ముస్లింలు అత్యంత పవిత్రంగా కానిస్తారు.

**ఇస్లాం ప్రబోధిస్తున్న ఐదు సూత్రాలు :**

కల్మా దేవుడు ఒక్కడే అని విశ్వసించడం సమాజ్: రోజుకు ఐదుసార్లు దేవుణ్ని ప్రార్థించడం

రోజా: రంజాన్ మాసంలో 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టడం

కాత్ రంజాన్ మాసంలో విధిగా చేయవలసిన దాన ధర్మాలు

సాజ్: ఆర్థిక స్థోమత కలిగినవారు జీవిత కాలంలో ఒక్క సారైనాసవిత్ర పుణ్యక్షేత్రాలైనమక్కా మదీనాలను దర్శించడం. ఈ వంద సూత్రాల్లో నాలుగో, ఐదో సూత్రాలైన రోజా, జత్లను ఈ మాసంలోనే ఆచరించాల్సి ఉంది. అందుకే రంజాన్ మాసానికి వస్లాంలో అత్యంత ప్రాధాన్యత ఉంది.

**30 రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు:**

ఇస్లాం కాలమానంలోని ఎనిమిదో నెల ఖషాబాన్, మే 16వ తేదీ నెలవంక దర్శనంతో మరుపటి రోజు నుంచి రంజాన్ మానన్న 30 రోజుల ఉపవాస దీక్షలను మొదలు పెడతారు. వేరువణామున 4 గంటలకు అల్పాహారాన్ని తీసు కుందారు. దీన్ని సహార్ అంటారు. అప్పటి నుంచి రాత్రి 7 గంటల వరకు ఎలాంటి ఆహార పానియాలు తీసుకోరు. నిష్ట తో ఉపవాస దీక్షలు పాటిస్తారు. రాత్రి 7 గంటలకు ఖర్జూరంతో ఉపవాస దీక్షను విరమిస్తారు. దీన్నే ఇస్తార్ అంటారు. ఇలా 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. 30వరోజున సన్వార్ నెలవంకను దర్శించుకుని మరుసటిరోజు ఈద్ఉల్ ఫిత్రున్న జరుపుకుంటారు.

**పేదల పండుగ రంజాన్:**

రంజాను పేదల పండుగ అంటారు. ఈ మానంలో ప్రతి ముస్లిం తన ఆర్థిక స్థోమతను బట్టి పేదలకు దాన ధర్మాలు వేయాల్సి ఉంటుంది. దీనికి ఓ లెక్క ఉంది. ఎవరి దగ్గరైతే 7.5 తులాల బంగారం లేదా 52.5 తులాల వెండి లేదా దానికి సరిపడా నగదు ఉంటుందో వారందరూ విధిగా పేదలకు దాన ధర్మాలు చేయాలన్నది నిబంధన. దీనిని జకాత్ అంటారు. ఆర్థిక స్థోమత గల ప్రతి ఒక్కరూ తమ స్థిర, చరాస్తుల విభజనను లెక్కించాలి అందులో నుంచి 2.5 శాతం పేదలకు జకాత్ రూపంలో దానం చేయాలి. ఇది తప్పనిసరి. దీంతో పాటు ప్రతి ఒక్కరు రెండు రీలోల 50 గ్రాముల మేలిమి గోమము లేక వానికి సరిపడా నగదు పేదలకు అందజేయాలి. దీనిని ఫిత్రా అంటారు. రంజాన్ పండుగకు ముందే జకాత్ పిత్రాలను పేదలకు ఇవ్వాలి, పేదలు కూడా రంజాన్ను సంతోపంగా జరుపుకోవాలన్నదే దీని అతరార్థం. పేదరికం లేని సమాజ నిర్మాణమే రంజాన్ పండుగ పరమార్థం.

**ముస్తాబైన మసీదులు, ఈద్గాలు:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని సుసీదులు, ఈద్గాలను ప్రత్యేకంగా అలంకరించారు. ప్రార్థన లను అనుహలంగా ముస్తాబు చేశారు. అనంతరం మసీదు, ఈబ్దాలలో ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయని మత గురువు లు తెలిపారు.

**పండుగ రోజు ఇలా. :** రంజాన్ పండుగ రోజు ముస్లింలు వేకువ జామున ఫజర్ నమాజు ఆచరిస్తారు. కొత్త మస్తులు ధరించి మసీదులు వద్దకు చేరుకొని సామూహికంతి ప్రత్యేక తక్బీర పరిస్తూ ఆయా పట్టణాల, గ్రామాల పొలిమేరలోని ఈద్దాలను వద్దను వెళతారు. ఈ సందర్భంగా ఖబిల్లాహు అక్బర్.. అల్లాహు ఆక్బర్ లా ఇలాహ ఇల్లల్లాహు అల్లాహం అక్బర్.. అల్లాహు అక్బర్ పల్లిల్లాహిల్ హమ్దా జిల్లా అందరికంటే గొప్పవారు. అల్లా తప్ప మరెవ్వరూ ఆరాధనకు అర్హులు కారు. అల్లాహ్. గొప్పవాడు, సర్వపోత్రాలు అల్లాకే చెల్లు) అని ప్రార్థనూ ఈనాల్లో రెండు రకాతుల ప్రత్యేక నమాతన్ను ఆదరిస్తారు. అనంత సత్యసం పూర్తిరాయ్మక మనస్సరం తెలంగ సమానిని అన్నరసం పూర్తయ్యాక పరస్పరం అభినందనం చెప్పుకోవడం సంప్రదాయం. అనంతరం ఇళ్లకు వెళ్లి అన్ని వర్గాల స్నేహితులకు విందులు ఇస్తారు. ప్రత్యేక ఖీర్ ఖుర్మా (పాయసం) ఈద్ ప్రత్యేక పంటకం



# ఊరూరా ఉగాది వేడుకలు

## ఆలయాల్లో పంచాంగ శ్రవణం... భక్తులు ప్రత్యేక పూజలు

**మదనపల్లె, మార్చి 30 ప్రభాతవార్త :**



శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సర పురస్కరించుకొని పట్టణంలో ఆదివారం ఆలయాల్లో పంచాంగశ్రవణం నిర్వహించారు. ఉగాదికి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. స్థానిక కోటవీధిలోని షిర్డి సాయిబాబ ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సాయిచక్రవర్తి స్వామి పంచాంగ శ్రవణం భక్తులకు వినిపించారు. ఏఏ రాశుల వారికి నూతన ఏడాది రాశి ఫలితాలను తెలియజేశారు. ఈ ఏడాది అధిపతి రవి కావడంతో పంటలు బాగా పండుతాయని సకాలంలో వర్షాలు పడి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు. ఉగాది పండగను పురస్కరించుకొని ఇండ్లల్లో పిండివంటకాలు చేశారు. ఉగాదిపచ్చడి చేసి అందరికి పంచిపెట్టారు. పితృదేవతలకు నూతన బట్టలు పెట్టి పూజలు చేశారు. శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర్‌స్వామి, శ్రీదేవి, భూదేవి సమేతంగా మాడవీధుల్లో ఊరేగింపు చేశారు. భక్తులకు హనుమాన్‌చాలీసా, భగవద్గీత పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. భక్తులు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీవారి నగర్ లోని శ్రీ అభయ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, గోవర్ధనగిరి శ్రీక్రిష్ణ ఆలయంలో ఉగాది పూజలు వైభవంగా జరిగాయి.

# ఎన్నికల హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం

## వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

**మదనపల్లె, మార్చి 30 ప్రభాతవార్త :**



పూజల్లో పాల్గొన్న దృశ్యం

ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. ఉగాది పండగ సందర్భంగా ఆదివారం శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవిశ్వావసునామ సంవత్సరంలో ప్రజలకు అంతా మంచి జరగాలని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ప్రజాసమస్యలపై నిత్యం పోరాటాలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైకాపా నాయకులు, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎ.కరీముల్లా, కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్, కోఆప్షన్ సభ్యులు శారదారెడ్డి, భారతి, పవన్‌కుమార్, చిప్పిలి మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన లతీఫ్

**మదనపల్లె, మార్చి 30 ప్రబాతవార్త :**



నేడు జరిగే ఈద్‌ఉల్‌ఫితర్(రంజాన్) పండగన ముస్లింలు ఘనంగా నిర్వహించుకోనున్నారు. పవిత్రంగా జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అధ్యక్షులు లతీఫ్ ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు నెలరోజులు పాటు ఉపవాసదీక్షలు చేపట్టి ఎంతో పవిత్రంగా నేడు నిర్వహించుకొంటున్న వారందరికి అల్లా చల్లగా చూడాలని తెలిపారు. ఈద్గా వద్ద తాగునీరు, వజూ నీరు కోసం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మతసామరస్యానికి మారుపేరు అయిన రంజాన్ పండగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాక్షించారు.

# కురబలకోటలో ఉగాది వేడుకలు

**కురబలకోట, మార్చి 30 ప్రభాతవార్త :**

శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సర పురస్కరించుకొని కురబలకోటలో ఆదివారం ఆలయాల్లో పంచాంగశ్రవణం నిర్వహించారు. ఉగాదికి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు పంచాంగ శ్రవణం భక్తులకు వినిపించారు. ఉగాది పండగను పురస్కరించుకొని ఇండ్లల్లో పిండివంటకాలు చేశారు. ఉగాదిపచ్చడి చేసి అందరికి పంచిపెట్టారు. పూజల్లో పాల్గొన్న భక్తులు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పలు ఆలయాల్లో టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పూజలు వైభవంగా జరిగాయి.

# గ్యాస్ సిలిండర్ పేలి గాయపడ్డ వ్యక్తి మృతి

**కురబలకోట, మార్చి 30 ప్రభాతవార్త :**



క్రిష్ణయ్య

అంగళ్ళులో గ్యాస్ సిలిండర్ పేలి గాయపడ్డ టీ దుకాణ యజమాని క్రిష్ణయ్య మృతి చెందినట్లు పోలీసులు ఆదివారం తెలిపారు. కురబలకోట మండలం అంగళ్ళులో ఈనెల 22న టీ దుకాణదారుడు గ్యాస్ సిలిండర్ పేలి క్రిష్ణయ్య తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ మెరుగైన వైద్యంకోసం తిరుపతి రుయాకు తరలించారు. రుయాల్లో చికిత్సలు పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన బుశెట్టి గోపినాథ్



**ప్రొద్దుటూరు మార్చి 30 ప్రభాతవార్త**

బుశెట్టి ధనలక్షుమ్మ శ్రీరాములు చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో బుశెట్టి ధనలక్షుమ్మ శ్రీరాములు కమ్యూనిటీ హాల్ ఆధ్వర్యంలో ప్రజల దాహార్తి తీర్చుకునేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం బుశెట్టి గోపినాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముచెట్టి గోపినాథ్ మాట్లాడుతూ చలివేంద్రంలో ప్రారంభపు రోజున నీళ్ళు, మజ్జిగ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరము ప్రజలకు దాహార్తి తీర్చడానికి మా నానమ్మ , అబ్బ గార్ల పేర్ల మీదుగా ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శూలం ప్రసాదు మేనేజర్ రమణ కొండయ్య పాల్గొన్నారు.

# వాహనదారునికి తీవ్ర గాయాలు

**సిద్దవటం, మార్చి 30, ప్రభాతవార్త:**

సిద్దవటం కడప-బద్వేలు ప్రధాన రహదారిలో ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనదారునికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకార వివరాలిలా ఉన్నాయి. కడప నుంచి బద్వేలు వైపు వెళ్తున్న ఆర్టీసీ అద్దె బస్సు సిద్దవటం నుంచి సంటిగారిపల్లెకు ద్విచక్ర వాహనంలో వెళ్తున్న ప్రదీప్‌కుమార్‌రెడ్డికి ప్రధాన రహదారి మలుపు వద్దకు రాగానే ఆదివారం సాయంత్రం బస్సు ఢీకొనడంతో తలకు, ఎడమ కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ యువకున్ని మెరుగైన వైద్య సేవల కోసం 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించారు. రోడ్డు ప్రమాద ఘటనపై పోలీసులు విచారిస్తున్నారు.

# అనారోగ్యంతో పొన్నవోలు సర్పంచ్ మృతి

**సిద్దవటం, మార్చి 30, ప్రభాతవార్త:**

మండలంలోని పొన్నవోలు కొత్తపల్లి సర్పంచ్ తుమ్మలూరు అంకయ్య(75) అనారోగ్యంతో మృతి చెందారు. తలమారెడ్డి కొట్టాలు గ్రామానికి చెందిన సర్పంచ్ అంకయ్య నెల రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ నెల్లూరు సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం స్వగ్రామానికి వచ్చారు. శనివారం రాత్రి ఆయన మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని మాజీ సింగల్ విండో అధ్యక్షుడు జ్యోతి జగదీశ్వర్‌రెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు మండల తెదేపా అధ్యక్షులు శనివారపు మోహన్‌రెడ్డిలు శ్రద్ధాంజలి ఘటించారు.

# రైతు పందిటి కృష్ణమూర్తికి ఉగాది పురస్కారం

**మైదుకూరు, మార్చి 30, ప్రభాతవార్త:**



మైదుకూరు పాతమామిళ్ళపల్లెకు చెందిన రైతు పందిటి కృష్ణమూర్తి విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారాన్ని ఆదివారం అందుకున్నారు. కృష్ణమూర్తి వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు అవలంబించి ప్రతి ఏటా గణనీయమైన పంట ఉత్పత్తిని సాధించారు.దాంతో కృష్ణమూర్తి వ్యవసాయరంగానికి చేస్తున్న కృషిని గుంటూరు లామ్ ఫార్మ్ ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు గుర్తించి ఉగాది పురస్కారానికి ఎంపిక చేశారు. బహుమతి ప్రధానోత్సవ సందర్భంగా కృష్ణమూర్తికి శాలువా, ప్రశంసా పత్రం, మొమెంటుతో పాటు రూ.5000నగదు బహుమతిని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో అందుకున్నారు.

# 5 లీటర్ల ప్రెజర్ కుక్కర్లు వితరణ

**పోరుమామిళ్ల రూరల్, మార్చి 30ప్రభాతవార్త:**



కుక్కర్లు పంపిణీ చేస్తున్న చిత్తా విజయ ప్రతాప్‌రెడ్డి

రంగసముద్రం పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్ పర్సన్ చిత్తా విజయ్ ప్రతాపరెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి రంగసముద్రం ఎంపీటీసీ ముంతాజ్ భర్త మహబూబ్ పీరా సహకారంతో ఆదివారం ప్రెషర్ కుక్కర్లు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పారిశుద్ధ కార్మికులకు రంజాన్ మాస సమయంలో వారికి ఏదో ఒక బహుమతి మహబూబ్ పిరా గారు అందజేస్తున్నారని అదేవిధంగా ఈ సంవత్సరం వారికి ప్రెషర్ కుక్కర్లు అందజేస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ మరిన్ని సేవా క్రమ కార్యక్రమాల్లో వారు ముందుకు పోవాలని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గిరిప్రనీత రెడ్డి జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్ వైస్ ఎంపీపీ రాజశేఖర్, రుద్రవరం ప్రసాద్, పాల శ్రీనివాసులు రెడ్డి, షారుక్, హరి, సుబ్బయ్య, చపాటి నారాయణరెడ్డి, జల్లీ చెంద్రాయుడు, బాలుడు తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన బలిజపల్లి గంగమ్మ జాతర సందడి

## భక్తుల్లో ఉరకలేస్తున ఉత్సాహం... 3న జాతర

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**

అన్నమయ్య జిల్లాలోనే అతిపెద్ద జాతరగా చెప్పబడే రాజంపేట మండలంలోని బలిజపల్లి గంగమ్మ జాతర సంబరాలు ఆదివారము నుండి మొదలయ్యాయి. ఏప్రిల్ 3వ తేదీ గురువారం బలిజపల్లి గంగమ్మ జాతర జరగనుంది. ఈ జాతరకు అన్నమయ్య జిల్లా వ్యాపితంగా లక్ష మందికి పైగా భక్తులు హాజరు కావడం ఆనవాయితీ. ఈ జాతర నిర్వహణకు నిర్వాహకులు పురాతన సంస్కృతి అనుసరించి ఆదివారం నుండి జాతర నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు భాగంగా సంబరాలు మొదలుపెట్టారు. అందుకుగాను ఆదివారం జాతరకు అట్టహాసంగా అంకురార్పణ చేశారు. అందులో భాగంగా పోతును పట్టణంలో పెద్ద ఎత్తున ఊరేగింపుగా బలిజపల్లెకు తీసుకెళ్లారు. దీంతో భక్తుల ఆనందం ఆకాశమే హద్దుగా ఉంది. దారిపొడవునా తప్పెట్ల దరువుకు వేస్తున్న ఐదడుగులకు పట్టణమే దద్దరిల్లుతుంది. భక్తుల్లో ఉరకలు వేస్తున్న ఉత్సాహం. ఇక దారిపొడవునా కాలుస్తున్న బాణాసంచా దీపావళిని తలపించింది. గురువారం జరగనున్న జాతరకు రాజంపేట పట్టణ వ్యాప్తంగా మజ్జిగ కేంద్రాలు, అన్నదాన కేంద్రాలు జాతరకు వచ్చే భక్తుల కోసం వివిధ వ్యాపార సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తున్నారు.

# నూతన భవనాల కోసం శంకుస్థాపన



**మైదుకూరు, మార్చి 30, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ 23 వ వార్డు తెలుగు గంగ కాలనీ నందు కస్తూర్బా గాంధీ బాలిక స్కూల్ ఆవరణంలో కస్తూర్బా గాంధీ జూనియర్ కాలేజీ నూతన భవన నిర్మాణము కొరకు ఫౌండేషన్ స్టోన్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో జూనియర్ కళాశాల బిల్డింగ్ కోసం సమగ్ర శిక్షణ గ్రాంట్ కింద నూతన భవనాలు ఏర్పాటు చేయబోతున్నారు. అలాగే ప్రిన్సిపాల్ వై విజయ నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌తో పిల్లల సౌకర్యాలపై, త్రాగు నీరు, కాంపౌండ్ చుట్టూ కంచె ఏర్పాటు, విద్యుత్ లైట్లు,ఇతర సౌకర్యాలపై తెలపడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి గురువు రెడ్డి,తో సమస్యలపై మాట్లాడి సాధ్యమైనంత తొందరలో సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, ధనపాల జగన్, ఏపీ రవీంద్ర, ఆర్ శ్రీనివాసులు, మిల్లు శ్రీను, పెరుగు నారాయణ, మేకల బాబు, మాదం రమణ, చిలుంగారి పుల్లయ్య, గుండం రాజు సుబ్బయ్య, రమణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య పుస్తకావిష్కరణ

**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 30, ప్రభాతవార్త :**



విజయవాడలో దీపం ఉగాది పురస్కారాల సందర్భంగా ఎంబి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో ఆదివారం ప్రొద్దుటూరు వాస్తవ్యుడు రాజన్న కవి అల్లుడు, ఓఎస్డి టు గవర్నమెంట్ విప్, ఏపీ అసెంబ్లీ అమరావతి డాక్టర్ ఎం ప్రభాకర్ రచించిన అయోధ్య అనే గ్రంథం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాదాపు 34 మంది నిష్ణాతులను వివిధ రంగాల్లో వారు చేసినచేసిన సేవలకు గుర్తుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి కే మన్మధరావు, గోకరాజు రంగరాజు, ప్రముఖ వ్యాపారవేత్త మాజీ పార్లమెంటేరియన్, పెనుగొండ లక్ష్మీనారాయణ, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత మరియు గోళ్ళ నారాయణరావు, ఫోటో ఇండియా అకాడమీ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఈత కోసం వెళ్లి విద్యార్థి మృతి

**వాల్మీకిపురం, మార్చి 30 ప్రభాతవార్త:**



ఉగాదిరోజున ఈతకోసం వెళ్లి విద్యార్థి మృత్యవాత పండిన సంఘటన మండలంలోని నాగంవారిపల్లెలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి నాగంవారిపల్లెకు చెందిన పదోతరగతి చదువుతున్న విద్యార్థి రాఘవ (15)కు తల్లిదండ్రులు ఇద్దరూ గతంలోనే చనిపోయారు. రాఘవ ఒకడే గ్రామంలో ఉంటూ బంధువుల సహాయంతో వాల్మీకిపురం ప్రభుత్వ పీవీసీ ఉన్నత పాఠశాలకు నిత్యం వెళ్లి చదువుకుంటున్నాడు ఉగాది పండుగ రోజున తోటి స్నేహితులు కలిసి మొత్తం నలుగురు గ్రామం సమీపంలోని విఠలం చెరువుకు సరదాగా ఈతకు వెళ్లారు ప్రమాదవు శాత్తు నీటిలో బురద ఎక్కువగా ఉండడంతో రాఘవ చిక్కుకు పోయి అక్కడికక్కడే మృతిచెందాడు తల్లిదండ్రులు లేని రాఘవ గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండేవాడని, భగవంతుడు అతన్ని కూడా తీసుకుపోవడంతో గ్రామస్థులు కన్నీరుమున్నీరయ్యారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన అతికారి క్రిష్ణ



**సిద్దవటం, మార్చి 30, ప్రభాతవార్త:**

తెలుగు నూతన విశ్వావసునామ సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీ పార్వతీపురంలో వెలసిన శ్రీశ్రీ శీతల గంగమ్మ తల్లిని అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమంటు జనసేన పార్టీ ఇన్‌ఛార్జి అతికారి క్రిష్ణ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శీతల గంగమ్మ అమ్మవారికి గజ మాలలు వేసి కొబ్బరికాయ కొట్టి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. అనంతరం గ్రామంలోని నాయకులు, మహిళలను, పద్దలను భక్తులను అప్యాయంగా పలకరించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పచ్చడి లాగే అందరి జీవితాలు షడ్రుచులు కలిగి ఉంటాయని అన్నిటినీ ఓడించి విజయం సాధించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు రామకృష్ణాపురం మహిళలు ఇటీవల క్రిష్ణ చొరవతో నీటి బోరు వేయించి ఎన్నో రోజులుగా పడుతున్న నీటి అవసరాలను తీర్చేందుకు తోడ్పాటు ఇచ్చి సహకరించినందుకు ఆయనకు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. మరికొందరు కాలనీ వాసులు నీటి సమస్యలు, భూ సమస్యలు తీర్చాలని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి తొందరలోనే పరిష్కారం చూపుతామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప మండలాధ్యక్షుడు మాసా బాల కృష్ణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సుధా మురళీ, సాధు వెంకటేష్, బిట్టా సాయి, పుత్తా సుధీర్ రాయల్, ఉప్పల రామకృష్ణ, మేరువ బాలకిశోర్, రామాంజనేయులు, పి.గంగయ్య, మహబూబ్ బాషా, మహిళలు, కార్యకర్తలు పద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారం అందుకున్న బహుభాషా కళాకారుడు

**పీలేరు మార్చి 30 ప్రభాతవార్త :**



ఉగాది పురస్కారం అందుకుంటున్న ఖాదర్ బాష షేక్

పీలేరుకు చెందిన అంతర్జాతీయ బహుభాషా నాటక, వెండి తెర, బుల్లితర నటుడు ఖాదర్ బాష షేక్ ఉగాది పురస్కారం అందుకున్నారు. శ్రీ విశ్వావసునామ సంవత్సరం సందర్భంగా ఆదివారం రాజంపేటలోని జిఎంసి కళామందిరంలో రాయలసీమ కళా పీఠం ఉగాది సంబరాలను నిర్వహించింది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారిని ఎంపిక చేసి పురస్కారాలు ప్రధానం చేశారు. పీలేరుకు చెందిన అంతర్జాతీయ బహుభాషా నాటక, వెండితెర, బుల్లితర నటుడు ఖాదర్ బాష షేక్ కూడా కళా రంగం నుంచి ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాయలసీమ కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు టీ. లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు షామీర్ బాష ఇతర అతిథులు పురస్కార గ్రహీతలకు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందించి, శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కళా పీఠం నాయకులు, సభ్యులు ఎస్. వెంకటరమణ, టి. వేణుగోపాల్, కృష్ణ కుమార్, అత్తికేరి కృష్ణ, మద్దిపట్ల వెంకటేశ్వర్లు నాయుడు, నరసింహ, రవీంద్ర, రమేష్ గుప్త, రాజశేఖర్, రామాంజనేయులు, వేణుగోపాల్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్

**బద్వేలు అర్బన్, మార్చి 30 , ప్రభాతవార్త**



పట్టణంలోని నెల్లూరు రోడ్డు నందు గల పట్టణ అభివృద్ధి సొసైటీ కార్యాలయం, నందిని మెడికల్ స్టోర్ వద్ద ఆ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సంర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఏప్రిల్, మే నెలల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున, అలాగే పల్లె, ప్రజలు, పట్టణ ప్రజలు ఉగాది, శ్రీ రామనవమి, పండుగలకు వివిధ పనులపై బద్వేలుకు వస్తుంటారని వారందరి దాహార్తి తీర్చుకొనుటకై ఈ చలివేంద్రను బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటీ వారు ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు నానబాల వెంకటేశ్వర్లు, బద్వేల్ గురుమూర్తి గౌరవ సలహాదారు కొండపల్లి చిన్న సుబ్బారావు కోశాధికారి శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యక్షులు కె.వి సుబ్బారావు, గనుమంతు రాజేష్ బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటీ సభ్యులు నాగార్జున, పోలు వెంగళరావు, పెన్నవర్ల సంఘం కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య సంయుక్త కార్యదర్శి లక్ష్మీ నరసయ్య,మరియు పెరుగు వెంకటయ్య, పత్తి నరసింహులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను తీర్చాలంటూ విన్నపం

**రామసముద్రం, మార్చి 30 ప్రభాతవార్త**



మండలంలోని ఆర్ నడింపల్లె గ్రామ పంచాయతీ శ్రీరాముల పల్లె గ్రామంలో గత నెల రోజులుగా తాగు నీటి సమస్య ఉన్నదని, సర్పంచి, గ్రామ సచివాలయం సెక్రటరీ కి తాగుని సమస్య తీర్చాలని పలుమార్లు అడిగిన వారు స్పందించడం లేదని మండల టిడిపి అధ్యక్షుడు విజయ్ కుమార్‌గౌడ్ ఇంటి ముందు ఉగాది పర్వదినం రోజున కాలీ బిందెలతో నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. విషయంపై స్పందించి విజయ్ కుమార్ గౌడ్ ఎంపిడిఓ భానుప్రసాద్‌కు ఫోన్‌లో విషయం తెలియజేసారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామంలో నెల కొన్న తాగునీటి సమస్యను రెండు రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసగౌడ్, నడింపల్లె రమేష్, జావేద్ వెంకటరమణ, లక్ష్మన్న, గంగాధర్, బి. వెంకటరమణ, రామకృష్ణ పాల్గొన్నారు.

# ఆపస్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి వితరణ

**ఎడ్యుకేషన్ మార్చి 30 ప్రభాతవార్త:**



తెలుగు వారి నూతన సంవత్సరం అయిన విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (APUS) ఆధ్వర్యంలో కడప ఆర్టీసీ బస్టాండ్ (కొత్త బస్టాండ్) ఆవరణలో ప్రయాణికులకు ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కొండారెడ్డి మాట్లాడుతూ జీవితంలో వచ్చే కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలన్న సందేశం అందరికీ అందించడమే షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి ప్రత్యేకత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి బి. సుబ్బరాయుడు తెలుగు క్యాలెండర్ ప్రకారం జరిగే తొలి పండుగ అయిన ఉగాది ప్రత్యేకతను వివరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వెంకట్రామిరెడ్డి విశ్వావసు నామ సంవత్సర విశిష్టతను తెలియజేసి, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, నారాయణరెడ్డి, శ్రీనివాసులు, మీడియా ఇన్చార్జ్ పగడాల బాలకృష్ణుడు, వల్లూరు మండల బాధ్యులు రెడ్డయ్య, కమలాపురం మండల బాధ్యులు పీర్ల గంగన్న, కుమార్‌రెడ్డి, నారాయణరెడ్డి, రఘుప్రసాద్ పాల్గొన్నారు.

# రాజంపేటలో ఘనంగా ఉగాది సంబరాలు

## 27 మంది కళాకారులకు ఉగాది సత్కారాలు



ఉగాది పురస్కారాన్ని అందుకుంటున్న ఉపాధ్యాయుడు సాయి

**రాజంపేట అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త**

రాజంపేటలో పవిత్ర పర్వదినం ఉగాది విశ్వావసు నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం రాయలసీమ కళాపీఠం ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. చాలా కాలం తర్వాత ఉగాది పండుగనాడు సందడి నెలకొంది. రాయలసీమ కళాపీఠం వ్యవస్థాపకుడు టి. లక్ష్మీనారాయణ, కార్యదర్శి ఎస్వి రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది సంబరాల్లో వివిధ రంగాల్లో 27 మంది కళాకారులకు సత్కారం చేశారు.బ్రహ్మశ్రీ హరి స్వామిచే పంచాంగ శ్రవణం నిర్వహించారు. రామాంజనేయులు ధార్మిక ప్రవచనములు చేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, జనసేన పార్లమెంటరీ సమన్వయ కర్త అతిగారి కృష్ణ, రాయలసీమ కళాపీఠం సభ్యులతో కలిసి అందరికీ పట్టు శాలువాతో సన్మానం చేశారు.సత్కారం అందుకున్న వారిలో కళాకారులు గుణకల సుబ్బరాయుడు, ఎస్ కృష్ణకుమార్, మందరం సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు వేణుగోపాల్, సాయి, ఎస్. అబ్దుల్లా తదితరులు ఉన్నారు.

# పాస్టర్‌మృతిపై సమగ్ర విచారణ జరపాలి



**ముద్దనూరు, మార్చి 30, ప్రభాతవార్త:**

పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని పట్టణ క్రైస్తవ సంఘాల మత గురువులు ప్రసన్న సంతోష్ కుమార్, జెడి వినయ్ కుమార్, ప్రభాకర్, మరిరెడ్డి కోరారు. పట్టణ క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎల్ ఎమ్ కాంపౌండ్ నుంచి పాత బస్టాండ్ మీదుగా నాలుగు రోడ్ల కూడలి వరకు శాంతియుతంగా నిరసన ర్యాలీ చేశారు.అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు.అనంతరం ప్రవీణ్ కుమార్ ఆత్మకు శాంతి కలగాలని పట్టణ సంఘాల మత గురువులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య రాష్ట్ర కమిటీ సభ్యులు గూటం జగదీష్ యాదవ్ ర్యాలీలో పాల్గొని క్రైస్తవులకు సంఘీభావం తెలిపారు. జగదీష్ యాదవ్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతి పట్ల నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు డివైఎఫ్ఐ సంఘీభావం తెలుపుతుందన్నారు. కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల పెద్దలు, మహిళలు, యువకులు, పిల్లలు, సిస్టర్లు పాల్గొన్నారు.

# జనసేన పార్టీని పీలేరులో బలోపేతం చేస్తాం

**పీలేరు, మార్చి 30 ప్రభాతవార్తః**



డిప్యూటీ సీఎంతో భాస్కర్‌నాయుడు

నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలలోపే నియోజకవర్గంలో జనసేన పార్టీ వ్యవస్థాపకులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీని బలోపేతం చేసి బహిరంగ సభ ఏర్పాటుచేస్తామని జనసేన పార్టీ నాయకులు కొరపాకుల భాస్కర్ నాయుడు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో తెదేపా, వైకాపాలలో వివిధ హోదాలలో పనిచేసిన అనుభవంతో పదిమందికి మంచి చేయాలని భావించిన పవన్ కళ్యాన్ స్థాపించిన జనసేన పార్టీకి ఆకర్షితులై చేరినప్పటి నుంచి ఆపార్టీ కోసం అహర్నిశలు అందరిని కలుపుకుని పార్టీ బలోపేతానికి తోడ్పాటును అందిస్తున్నానని అదేవిధంగా నియోజకవర్గంలో గతంలో ఉన్న నాయకుల సంబంధాలను క్రమబద్ధీకరించుకుంటూ పీలేరు నియోజకవర్గంలో జరగబోయే పంచాయతీ మండల ఎన్నికలలో జనసేన పార్టీకూడా కూటమి ప్రభుత్వంలో భాగంగా సీట్లు కేటాయించుకుని అధికార పార్టీ మద్దతుతో అదేవిధంగా భాజాపా తోడ్పాటుతో ఎన్నికలలో పోటీ చేసేందుకు శక్తిని కూడ కట్టుకోవడమే కాకుండా మరింత బలాన్ని పార్టీకి అందజేసి జనసేన పార్టీ వైపు మొగ్గుచూపుతున్న అన్ని కులాల నాయకులను పార్టీలో చేర్చుకునేందుకు కషిచేస్తానన్నారు.

# మైనారిటీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

## జాకీర్ హుస్సేన్

**పీలేరు, మార్చి 30 ప్రభాతవార్తః**



జాకీర్‌హుస్సేన్ దంపతులు

మైనారిటీ సోదరులు ఎంతో స్నేహపూర్వకంగా కలిసిమెలసి ఆహ్లాదకరమైన వాతావరణంలో రంజాన్ పండుగ జరుపుకుంటున్న ప్రతి మైనారిటీ కుటుంబ సభ్యులకు ప్రముఖ వ్యాపారవేత్త, లెక్చరర్ జాకీర్‌హుస్సేన్ దంపతులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా రొంపిచెర్ల మండలంలో ప్రతి ఏడాది రంజాన్ పండుగను పురస్కరించుకుని పేదలకు రంజాన్‌తోఫాతో పాటు అన్నదానం, వస్త్రదానం చేయడం తనకున్నదాంట్లో ఇతరులకు ఇవ్వడంలో ఎంతో ఆనందాన్ని కలిగించడమే కాకుండా వారి కుటుంబ సభ్యులకు కాస్త ఊరట అనిపించేందుకు అవకాశం కల్పించిన దేవునికి రుణ పడి ఉంటానని జాకీర్ హుస్సేన్ దంపతులు.

# అంబరాన్ని అంటిన ఉగాది సంబరాలు

**పీలేరు మార్చి 30 ప్రభాతవార్తః**

పీలేరు పట్టణంలో ఉగాది పండుగను పురస్కరించుకుని ఉగాది సంబరాలు అంబరాన్ని అంటాయి. పట్టణంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాలలోని ఆలయాలలో భక్తులు నూతన వస్త్రాలు ధరించి పూజలు నిర్వహించారు. ముఖ్యంగా పీలేరులో కడప మార్గంలోని , కోటపల్లెలలోని వెంకటేశ్వరస్వామి ఆలయాలు, సాయిబాబా, అమ్మవారి ఆలయాలలో భక్తులు పోటెత్తారు. ముదుపుల వేముల గ్రామంలో వెలసిన బోయకొండమ్మ ఆలయంలో రెండు రోజులు పాటు ఆలయ నిర్వాహకులు అన్నదానంతో పాటు జాతర నిర్వహించి అమ్మవారికి దీలు బోణాలు సమర్పిస్తారని ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం వరకు అమ్మవారి పూజలో భక్తులు పాల్గొనాలని తెలిపారు.

# మైనారిటీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

## తహశీల్దారు భీమేశ్వరరావు

**పీలేరు, మార్చి 30 ప్రభాతవార్తః**



భీమేశ్వరరావు దంపతులు

ఏడాదికి ఓసారి మైనారిటీ సోదరులు నెల రోజులు పాటు ఉపవాసాలతో దీక్షతో అల్పాహారాలు మాని దేవుని ప్రార్థిస్తూ నేడు జరుపుకునే రంజాన్ పండుగ మైనారిటీ సోదరులకు అన్ని రకాల విద్యాబుద్ధులతో పాటు అష్టైశ్వర్యాలు కలగాలని పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రతిముస్లీం కుటుంబాలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి ఎదుగుదలకు పవిత్రమైన రంజాన్ మాసం ఉపవాసాలు తోడ్పడాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తహశీల్దారు భీమేశ్వరరావు దంపతులు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిమ్మనపల్లెలో ఉగాది వేడుకలు

**నిమ్మనపల్లె, మార్చి 30 ప్రభాతవార్త :**

శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సర పురస్కరించుకొని నిమ్మనపల్లెలో ఆదివారం ఆలయాల్లో పంచాంగశ్రవణం నిర్వహించారు. ఉగాదికి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు పంచాంగ శ్రవణం భక్తులకు వినిపించారు. ఉగాది పండగను పురస్కరించుకొని ఇండ్లల్లో పిండివంటకాలు చేశారు. ఉగాదిపచ్చడి చేసి అందరికి పంచిపెట్టారు. పూజల్లో పాల్గొన్న భక్తులు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వైసీపీ సర్పంచితో జనసేన పార్టీ నాయకులు మంతనాలు

**పీలేరు, మార్చి 30 ప్రభాతవార్త:**
రాష్ట్రంలో రోజురోజుకు ప్రజల హదయాలలో దూసుకుపోతున్న డిప్యూటీ సీ ఎం పవన్‌కళ్యాన్ సూచనలతో రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయడానికి ప్రయత్నాలు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు సర్పంచితో రహస్యంగా మంతనాలు జరుపుతున్నట్లు నియోజకవర్గంలో వార్తలు గుప్పుమన్నాయి. గతంలో వైకాపా అధికారంలో ఉన్నప్పుడు తిరుగులేని నాయకుడిగా పీలేరు పట్టణాన్ని పెద్దిరెడ్డి అండతో శాసించి సత్తా చాటుకుని వివిధ పార్టీ కార్యక్రమాలలో వివిధ హోదాలలో పనిచేయడమే కాకుండా సొంత నిధులు ఖర్చు చేసి పార్టీని ప్రచారంలో ముందుకు తీసుకెళ్లడం వెన్నతో పెట్టిన విద్య అని తెలిసిందే, అయితే అధికారం కోల్పోయిన అనంతరం గత 9 నెలలుగా సర్పంచిపై వివిధర కాల కేసులతో పాటు అవినీతి ఆరోపణలతో చెక్కుపవర్‌ను కూడా రద్దుచేయడంతో దిక్కు తెలియని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్న సర్పంచిపై జనసేన పార్టీ నాయకులు కన్నుపడింది. అయితే గతంలో వైకాపాలో పనిచేసి జనసేన పార్టీలో చేరిన ఓముఖ్య నాయకుడు రహస్యంగా మంతనాలు సాగిస్తున్నట్లు ఊహాగానాలు. సర్పంచితోపాటు నియోజకవర్గంలో వైకాపా ప్రభుత్వంలో చెలామణి అయి కూటమి ప్రభుత్వంలో చతికిలపడి అధికారపార్టీ తెదేపాలో అటువంటి వారిని చేర్చుకోకపోవడంతో ఆదరణ కరువవడంతో ప్రత్యామ్నాయంగా కూటమి ప్రభుత్వంలోని జనసేన పార్టీ వైపు మొగ్గుచూపి ఈనాలుగు సంవత్సరాలు కేసులు నుంచి తప్పించుకోవడమే కాకుండా ఉన్న ఆస్తులను కూడా కాపాడుకోవడానికి ఆదరణ లభిస్తుందని భావించి పవన్ కళ్యాణ్ పద్ధతులు నచ్చాయని, ప్రజలకు తోడు ఉంటాడని ఆపార్టీలోకి మొగ్గు చూపుతున్నట్లు పీలేరు పట్టణంలో పలు టీదుకాణాల వద్ద, బహిరంగ ప్రదేశాలలో చర్చించుకోవడం కొసమెరుపు...!

**చర్చలు వాస్తవమే... మాజీ మంత్రి పెద్దిరెడ్డిని వదిలి వెళ్లేది లేదు...**
పీలేరు సర్పంచి డాక్టర్ హబీబ్ బాషాను ప్రభాతవార్త పై వార్తపై వివరణ అడుగగా జనసేన పార్టీలో ముఖ్య నాయకులు చర్చలు జరపడం వాస్తవమేనని అయితే మాజీ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబాన్ని వదిలి మరో పార్టీలోకి వెళ్లబోనని కాలానికి అనుగుణంగా మనిషి పురోగతి సాధించడానికి కాలం నిర్ణయిస్తుందని హబీబ్‌బాషా అన్నారు. ఏది ఏమైనప్పటికి వైకాపా నాయకులను అధికార తెదేపా లోకి దరిచేరనీయకపోవడంతో ప్రత్యామ్నాయంగా జనసేనలోకివెళ్తారా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.

## ఉగాది ఉత్సవాలలో పాల్గొన్న డిఎస్‌పి

**ముద్దనూరు, మార్చి 30, ప్రభాతవార్త:**
మండలంలోని కొర్రపాడు గ్రామంలో చెన్నకేశ్వర స్వామి ఆలయంలో ఉగాది ఉత్సవాల సందర్భంగా ఆదివారం నాడు జమ్మలమడుగు డిఎస్‌పి వెంకటేశ్వర రావు సందర్శించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలు రైతులు వర్షాలు సకాలంలో పడి పాడిపంటలతో సంతోషంగా ఉండాలని ప్రతి ఒక్కరూ తమ కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని గొడవలు ముటా కక్షలు ఫ్యాక్షన్ జోలికి వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ దస్తగిరి ఎస్సై మహినుద్దీన్, జి అపర్ణ గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా చౌడేశ్వరీ దేవి జ్యోతి ఉత్సవాలు

**మదనపల్లె, మార్చి 30 ప్రభాతవార్త :**
పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలో వెలసియున్న శ్రీ చౌడేశ్వరీ దేవి ఆలయంలో ఆదివారం జ్యోతి ఉత్సవం, అగ్నిప్రవేశం వైభవంగా జరిగాయి. ఉత్సవాలు పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. నీరుగట్టువారిపల్లె, కదిరిరోడ్డు, బైపాస్‌రోడ్డు, గొల్లపల్లె రోడ్డు ఉత్సవాల వల్ల రద్దీగా ఏర్పడ్డాయి. భక్తుల దైవదర్శనం నిమిత్తం ఆలయంలో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. మహిళలు అమ్మవారికి దీలు బోణాలు సమర్పించారు. అమ్మవారిని అర్చకులు స్వామి ప్రత్యేక అలంకరణలో అలంకరించి భక్తులకు దర్శనం ఏర్పాటు చేశారు. తొగటవీర క్షత్రియులు జ్యోతులను తయారుచేసి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారిని ప్రత్యేక వాహనంలో పురవీదుల్లో ఊరేగించారు. సోమవారం సాయంత్రం 3గంటలకు ఉట్ల తిరుణల జరగనున్నది.ఆలయకమిటీ పురాణం చంద్రశేఖర్, బండి నాగరాజు, రత్నమయ్య, పవన్‌కుమార్, ఉప్పు రామచంద్ర, మోడెం వెంకటరమణ, ప్రభాకర్, లోకేష్, పురం రమణ తదితరులు తీర్థప్రసాదాలు అందజేశారు.



అలంకరణలో అమ్మవారు

# ఏప్రిల్ 3 నుండి శ్రీ పట్టాభిరామస్వామి బ్రహ్మోత్సవాలు

### 2న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణం... 8న సీతారాముల కల్యాణోత్సవం... 9న రథోత్సవం

**వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన వాల్మీకిపురం పట్టణంలోని శ్రీ పట్టాభిరాముడిని దర్శించుకుంటే మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసం. వాల్మీకి మహర్షి ఈ ప్రాంతంలో తపస్సు చేయడంతో ఈ గ్రామానికి వాల్మీకిపురం అనే నామధేయం వచ్చిందని, శ్రీ రామచంద్రుడు వాల్మీకం (పుట్ట)లో వెలిసినందున వాల్మీకిపురం అయిందన్న అభిప్రాయాలున్నాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ వెలసిన పట్టాభిరాముడికి ఏటా నిర్వహించే బ్రహ్మత్సవాలు ఈ ఏడాది 02వ తేది బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి.**



బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న శ్రీ పట్టాభిరామాలయం



వాల్మీకిపురం వానరగుట్టపై వాల్మీకి మహర్షి తపస్సు చేస్తున్నట్లు కనిపించే రూపం.



పట్టాభిరామస్వామి సమేత సీతమ్మ, లక్ష్మయ్య

**వాల్మీకిపురం, మార్చి 30 ప్రభాతవార్త :**
వాల్మీకిపురం పట్టణ నడిబొడ్డున వెలసి వెయ్యేళ్ల చరిత్ర కలిగిన శ్రీ పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలను ఏప్రిల్ 2వ తేది నుంచి 11వ తేది వరకు ఘనంగా నిర్వహించనున్నారు. ఏప్రిల్ 2న అంకురార్పణతో ప్రారంభమై 11న ముగుస్తాయి. 03వ తేది గురువారం ఉదయం ధ్వజారోహణం, రాత్రి గజవాహనం, 04వ తేది శుక్రవారం ఉదయం ముత్యపుపందిరి వాహనం, రాత్రి హనుమంత వాహనం, 05వ తేది శనివారం కల్పవృక్ష వాహనం, రాత్రి సింహ వాహనం, 06వ తేది ఆదివారం ఉదయం సర్వభూపాల వాహనం, రాత్రి పెద్దశేష వాహనం, 07వ తేది సోమవారం ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రపప్రభ వాహనం, మోహినీ అవతారం, 08వ తేది మంగళవారం ఉదయం తిరుచ్చి ఉత్సవం, రాత్రి 8 గంటల నుంచి కల్యాణోత్సవం, 11 గంటల నుంచి గరుడ వాహనం, 09వ తేది బుధవారం ఉదయం రథోత్సవం, రాత్రి ధూళి ఉత్సవం, 10వ తేది గురువారం ఉదయం తిరుచ్చి ఉత్సవం, రాత్రి అశ్వవాహనం (పార్వేట ఉత్సవం), 11వ తేది శుక్రవారం ఉదయం వసంతోత్సవం, మధ్యాహ్నం చక్రస్నానం, రాత్రి హంస వాహనం, ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. 12వ తేది రాత్రి పుష్పయాగం ఘనంగా నిర్వహిస్తారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలుగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కుటుంబీకులు వ్యవహరించేవారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న శ్రీ పట్టాభిరామాలయాన్ని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చొరవతో 23.02.1997న తిరుమల తిరుపతి దేవస్థానమునకు అనుబంధ దేవాలయంగా చేర్చారు. ఆనాటి నుంచి నేటి వరకు టిటిడి ఆధ్వర్యంలో ప్రతి ఏటా శ్రీ పట్టాభిరామ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎంతో ప్రాచీన ప్రాశస్తి కలిగిన నేటి వాల్మీకిపురం పట్టణానికి ఎన్నో పేర్లు కూడా ఉన్నాయి. వావిలపాడు, వాయల్పాడు అను పేర్లు వుండటం ఇక్కడ పట్టణానికి అత్యంత సమీపాన గల శతశృంఘ పర్వతాలలో వాల్మీకి మహర్షి తపస్సు ఆచరించడంతో కూడా వాల్మీకిపురం అనే పేరు వచ్చినట్లు చరిత్ర చెబుతోంది. ప్రస్తుత నూరుకుప్పల కొండగా పిలువబడే ప్రాంతమే గతంలో శతశృంఘ పర్వతాలుగా విరసిల్లినట్లు పెద్దల నానుడి. పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపాన గల వానరగుట్ట ప్రాంతంలో వాల్మీకి మహర్షి తపస్సు చేస్తూ శిలగా మారారని, ఆ రూపాన్ని సూర్యోదయం, సూర్యస్తమ సమయాలలో నేటికీ జాతీయ రహదారి పక్కగా నిలబడి వీక్షిస్తే దర్శించవచ్చును. ఈ దృశ్యం ఎంతో అపురూపం.. అజరామరం. అన్నమయ్య జిల్లా, వాల్మీకిపురంలో వెలసినశ్రీ పట్టాభిరామ స్వామి దేవాలయం వెయ్యేళ్ల క్రితం నిర్మించినట్లు, 13వ శతాబ్దంలోనే ఈ పట్టాభిరామస్వామి దేవాలయాన్ని పునఃనిర్మాణము గావించినట్లు రికార్డులు చెబుతున్నాయి. 15వ శతాబ్దంలో తొలి తెలుగు వాగ్గేయకారుడు పద కవితా పితామహులు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారు వాల్మీకిపురం క్షేత్రాన్ని సందర్శించి ఎన్నో కీర్తనలను రచించినారు. ఈ పట్టాభిరామాలయంలో గల మూల విగ్రహాలను మహర్షి జాంబవంతులు వారిచే ఒకేచోట ప్రతిష్టించడమైనది. వాల్మీకిపురం పరిసర ప్రాంతంలోని శతశృంగపర్వతాలలో వాల్మీకి మహర్షి తపస్సు చేసినారని, ఈ కారణంగా వాల్మీకిపురం క్షేత్రం పురాణ ప్రసిద్ధిగాంచినది. భారతదేశంలో అయోధ్య తర్వాత శ్రీరామ క్షేత్రాలలో మొదటి స్థానం వాల్మీకిపురమ్మే ఎంతో ఘనమైన చరిత్ర కల్గిన ఈ ఆలయానికి ఆనాటి రాజులు శ్రీకృష్ణదేవరాయులు, ఛత్రపతి శివాజి, అతని తల్లి జిజియాబాయి, సాళువ నరశింగ భూపతిరాయలవారు, ఆంగ్లేయుల అధిపతులలో థామస్ మన్రో, సిపి బ్రౌన్, హార్డ్‌హార్డింగ్ వంటి వారు, ముస్లిం నవాబులు శ్రీరాముడిని సేవించి తరించారని ప్రతీతి. తిరుపతి నుంచి 90కిలో మీటర్ల దూరంలో వాల్మీకిపురం శ్రీ పట్టాభిరామాలయం ఉంది. తిరుపతి మదనపల్లె హైవే రోడ్డు ప్రక్కన కలదు. తిరుపతి నుంచి ప్రతి 30 నిమిషాలకు బస్సు సౌకర్యం కలదు. అలాగే మదనపల్లె నుంచి 20కిలో మీటర్ల దూరంలో ఈ ఆలయం వుంది. మదనపల్లె నుంచి ప్రతి 10 నిమిషాలకు బస్సు సౌకర్యం కలదు.

## నేడు చిన్నతోట గంగమ్మ తిరుణాల

**కురబలకోట, మార్చి 30 ప్రభాతవార్త :**
కురబలకోట మండలం ఎర్రబల్లి గ్రామం సింగన్నగారిపల్లె వద్ద వెలసిన శ్రీ చిన్నతోట గంగమ్మ తిరుణాల సోమ, మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎర్రబల్లి గ్రామ సర్పంచ్ నాగరత్న ఈశ్వర్ తెలిపారు. సోమవారం రాత్రి అమ్మవారికి వైభవంగా బోణాలు సమర్పిస్తారు. అనంతరం చాందీని బండ్లు, పల్లినగ్రోవి, బాణసంచా, కోలాట భజనలతో ఊరేగించి గుడి వద్ద ప్రదర్శించి మొక్కలు తీర్చుకోనున్నారు. మంగళవారం పగలు తిరుణాల నిర్వహిస్తారు. సాయంత్రం గుడివద్ద ఉట్లమాను మహోత్సం నిర్వహిస్తారని ఆయన తెలిపారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యాఖ్యలు చేయడం రాచమల్లుకు తగదు

### టిడిపి నాయకులు శివశంకర్, పగడాల దస్తగిరి



**ప్రొద్దుటూరు, మార్చి 30, ప్రభాతవార్త**
నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విగాథం కలిగించే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి తగదని టిడిపి నాయకులు రిటైర్డ్ ఎస్సై శివశంకర్ పగడాల దస్తగిరి లు అన్నారు. ఆదివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక ఉప సర్పంచి అనే చిన్న పదవి కోసం వరదరాజులరెడ్డి దాష్టికానికి పాల్పడుతున్నారని రాచమల్లు వ్యాఖ్యానించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఆ చిన్న పదవి విషయంలో రాచమల్లు మాట తప్పడం వలనే ఈ పరిస్థితి ఎదురైందని, బిసి మహిళకు సహాయం చేసేందుకే వరదరాజులరెడ్డి ప్రయత్నించారని, గతంలో రాచమల్లు ఎమ్మెల్యే గా వున్న సమయంలో కొత్తపల్లి పంచాయతీ వార్డు మెంబర్ పదవి కోసం అప్పట్లో వైసీపీ లో వున్న అక్కడి సర్పంచి శివచంద్రారెడ్డి కుమారుడిపై రాచమల్లు అనుచరుడిని పోటీ చేయించి కోట్ల రూపాయలు ఖర్చు చేయించి ఓటమి చెందిన విషయం గుర్తు లేదా అన్నారు. గతంలో రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వరదరాజులరెడ్డి వర్గీయునిగా వున్న సమయంలో ఆయన పై ఎంతో అభిమానంగా వుండే వారని, వరద సోదరుడు రాఘవ రెడ్డి కుమారుడు రవి రెడ్డి ద్వారా కార్ లోన్ తీసికొని దానిపైన వరదరాజులరెడ్డి పేరు వేసుకున్న విషయం మరిచారా అన్నారు. రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఓటమి బాధతోనే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని తన వ్యాఖ్యల వల్ల ప్రజలు అసహ్యంచుకుంటున్నారని విమర్శించారు. రాచమల్లు గోపవరం పంచాయతీ ఉప సర్పంచి ఎన్నిక విషమలో వారి 14 మంది వార్డు మెంబర్లకు ఇస్తానని హామీ ఇచ్చి విస్మరించడంతో వారంతా రాచమల్లు ను వ్యతిరేకించి, కొండయ్య కోడలు రమాదేవి కి మద్దతు ఇస్తామని తెలపడంతోనే ఆయన ఆర్ఓతో అస్వస్థతకు గురైనట్లు తానే డ్రామా ఆడించారని విమర్శించారు. రాచమల్లు చెప్పిన విందు భోజనం ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. వరదరాజులరెడ్డి కూడా రాచమల్లు కు అరిటాకు భోజనం పెడతారని తెలిపారు. ప్రతి సారి వరదతో పోరుకు సిద్దం అంటున్నారని, వరద అవసరం లేదని తామే రాచమల్లు తో పోరుకు సిద్దమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, గాలిపోతుల సుదర్శన్, రామ కృష్ణ, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బలిజపల్లె గంగమ్మ జాతరకు అంకురార్పణ





బలిజపల్లి లో వెలిసిన గంగమ్మ తల్లి, అంకాలమ్మకు పొంగళ్ళు పెడుతున్న మహిళలు

**రాజంపేట అర్బన్, మార్చి 30 ప్రభాతవా ర్త**
జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన రాజంపేట పట్టణం బలిజ గంగజాతరకు ఆదివారం చాటింపు వేశారు. ఏప్రిల్ 3న గంగ జాతర జరగనుంది. జాతర చాటింపు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. బలిజబలలో జాతర జరిగే ప్రాంతంలో పోతుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బలిజపల్లె, ఆర్ఎస్ రోడ్ ,తుమ్మల అగ్రహారంలో ఊరేగింపు చేశారు.బలిజపల్లె గంగమ్మ తల్లి, తుమ్మల అగ్రహారంలో వెలసిన అంకాలమ్మ గ్రామ దేవతలను ఈ ప్రాంత ప్రజలు అక్కచెల్లెలుగా భావిస్తారు. అందుకే గంగమ్మ జాతర అంకురార్పణ రోజే తుమ్మల అగ్రహారంలో మహిళలు పొంగళ్ళు పెట్టుకుంటారు. మహిళల పొంగళ్ళు కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దీంతోగ్రామంలో జాతర ముందుగానే కనిపించింది.

## గంగమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న చెల్లు గంగన్న వంశీయులు

**లక్కిరెడ్డిపల్లి : మార్చి 30 ప్రభాతవార్త**
విశ్వ వసు నామ తెలుగు సంవత్సరం ఉగాది సందర్భంగా శ్రీశ్రీశ్రీ అనంతపురం గంగమ్మ ఆలయానికి భక్తులు పోటెత్తారు. మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు చెల్లు గంగన్న వంశీయులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అలయ అర్చకులు చెల్లు సురేంద్ర యాదవ్, చెల్లు గంగాధర్ యాదవ్, చెల్లు శ్రీనివాసులు, చెల్లు స్వాతి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంకాలమ్మకు వెండి ముఖ కవచాలు వితరణ



వెండీ కవచాలతో దాతలు

**పులివెందుల ,మార్చి 30, ప్రభాత వార్త:**
ఉగాది పండుగను పురస్కరించుకొని స్థానిక అంకాలమ్మ ఆలయంలో అంకాలమ్మతల్లి ద్వారాలలో ఉన్న అమ్మవార్లకు మూడు కిలోల వెండి కవచాలను ఆలయ చైర్మెన్ నాగేంద్రప్రసాద్, ఈఓ కెవి రమణలకు ఆదివారం అందజేశారు. పల్లెట్ వెంకట అశోక్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు, మిట్ట మల్లికార్జునశెట్టి కుటుంబ సభ్యులు మిట్టకరుణాకర్, మిట్టమంజునాథ్, గండి దేవస్థాన ఏఈ నిఖిల్ కుటుంబ సభ్యులు సంయుక్తంగా కలసి అమ్మవారికి వెండి కవచాలను చేయించాలని తలచి ఉగాది పండుగరోజున అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సురేష్ వారిని మంగళవాయిద్యాల నడుమ ఆలయం చుట్టూ అమ్మవారి వెండి కవచాలను పట్టుకొని ప్రదక్షణలు నిర్వహించారు. అనంతరం అమ్మవార్లకు అలంకరించారు. పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

### ఇష్టకామేశ్వరి సమేత సిద్దేశ్వర ఆలయంలో

# సత్యనారాయణ వ్రతం

**సుండుపల్లె, మార్చి 30, ప్రభాతవార్త:**
మండల కేంద్రానికి సమీపంలో పెద్ద బలిజపల్లె గ్రామంలో వెలసిన ఇష్టకామేశ్వరి సమేత సిద్దేశ్వర స్వామి దేవాలయం ఆవరణంలో ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం గ్రామ ప్రజలు ఘనంగా సత్యనారాయణ వ్రత మహోత్సవాన్ని నిర్వహించారు. ఉగాది పండుగ సందర్భంగా ఉదయాన్నే సిద్దేశ్వర స్వామి, కూటాలమ్మ దేవాలయాలలో స్వాములవారిని వేద పండితులు ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అభిషేకాలు, అర్చనలు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవాన్ని వేద పండితులు నిర్వహించారు. ఈ వ్రత మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొని పూజలు చేశారు. వచ్చిన భక్తులకు కార్యనిర్వహకులు తీర్థప్రసాదాలను అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.





### వైభవంగా శ్రీ పెద్ద పీరయ్య స్వామి

# ఆరాధన మహోత్సవాలు

**బ్రహ్మంగారిమఠం, మార్చి 30 ప్రభాతవార్త:**
రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్య క్షేత్రమైన జగద్గురు పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములు జీవసమాధి నిష్ఠ వహించిన త్రికాలజ్ఞాని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వరముచే జన్మించిన శ్రీ సిద్ధయ్యస్వామి నాలుగవ కుమారుడు శ్రీ పెద్ద పీరయ్య స్వామి ఆరాధన మహోత్సవం వైభవంగా ప్రతి ఏడాది తెలుగు సంవత్సరాది(ఉగాది)పండుగ రోజున రెండురోజులపాటు నిర్వహిస్తున్నట్లు శ్రీ సిద్ధయ్య స్వాములమఠాధిపతులు,శిష్య బృందం పేర్కొన్నారు. శ్రీ విశ్వావసునామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి 30వతేది ఆదివారం ఉదయం నుంచి వివిధ జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.వారి కోసం పత్యేక క్యూలైన్ మంచి నీటి సదుపాయాలు కల్పించారు. స్వామి వారిని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మరియు టీడీపీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, దర్శించుకున్నారు. అన్ని సర్వమత అన్నదాన సత్రాలలో అన్నదానం భక్తులకు ఏర్పాటు చేశారు, రాత్రి రేలారే రేలా వీరబ్రహ్మేంద్ర స్వాముల జీవిత చరిత్ర నాటకం వివిధ సంస్కృతిక కార్యక్రమాలు మరియు స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు. సోమవారం పెద్ద, చిన్న వృషభ రాజులచే ఎడ్ల బండ పందెం జరుగును. డి ఎస్ పి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో రూరల్ సి ఐ శివశంకర్, సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ పోలీస్ సిబ్బందితో కలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.





## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**పెండ్లిమర్రి, మార్చి 30, ప్రభాతవార్త:**
కొండ గంగమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి, పుత్తా నరసింహారెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే అమ్మవారు ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి పల్లకిని మోసి తమ భక్తిని చాటుకున్నారు. అలాగే ఆలయ సమీపంలో బండలాగుడు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. భక్తులను సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఊరేగింపును తిలకించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, పంగా చంద్రశేఖర్ డమ్ము సుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**పులివెందుల,మార్చి 30, ప్రభాత వార్త:**
శిల్పారామంలో ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం నిర్వహించిన నృత్యాలు అందరినీ అలరించాయి. పండుగను పురస్కరించుకొని ఉగాది పచ్చడి మరియు శర్మ వారిచే పంచాంగ శ్రవణం చేయించా రు.వేదాంతహాస్పిటల్ వారి సౌజన్యంతో శ్రీ రాజా కళానిలయం వారి చిన్నారులచే, క్లాసికల్ సాంగ్ గోదారి గట్టు మీద, ఫోక్ మిక్సింగ్ ,గంగో రేణుక తల్లి, నమో నమశ్శివాయ పాటలకు సాయంత్రం 5.30 గంటల నుండి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులకి కనుల విందు చేశాయి. ఈ కార్యక్రమంలో శిల్పారామం అధికారి టి. విశ్వనాథరెడ్డి, సిబ్బంది, డాన్స్‌మాస్టర్ రాజా పాల్గొన్నారు.



నృత్యాలు చేస్తున్న చిన్నారులు